# సాహిత్యనేత్రం

గుడిపూడి విజయరావు









ప్రజాశక్తి బుక్‌హౌస్ PSBH

# చిత్రనేత్రం

గుడిపూడి విజయరావు

ప్రజాశక్తి బుక్‌హౌస్
*ఎమ్‌హెచ్ భవన్, ప్లాట్ నెం. 21/1, అజామాబాద్, ఆర్‌టిసి కళ్యాణమండపం దగ్గర*
*హైదరాబాద్-20. ఫోన్ : 040 - 27660013*

84300

ప్రచురణ సంఖ్య : 1263

ప్రథమ ముద్రణ : డిసెంబర్, 2012

వెల : ₹ 200

ప్రతులకు

**ప్రజాశక్తి బుక్‌హౌస్**

**1-1-187/1/2, చిక్కడపల్లి, హైదరాబాద్-20. ఫోన్ : 27608107**

బ్రాంచీలు

**హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, ఖమ్మం,**

**హన్మకొండ, నల్గొండ, గుంటూరు, ఒంగోలు**

ముద్రణ

**ప్రజాశక్తి డైలీ ప్రింటింగ్ ప్రెస్, హైదరాబాద్**

# విషయసూచిక


| | | | |
|---|---|---|---|
| | పరిచయం | | 7 |
| 1. | వికసించే ప్రతిభకు ప్రతిబింబాలు | గ్రూప్ షో | 9 |
| 2. | విలక్షణ చిత్రాల గ్రామీణ దర్శనం | చిత్ర | 11 |
| 3. | సేదతీర్చే చిత్రాలు | శ్రీను జీ | 13 |
| 4. | గ్రామీణ జీవనశైలికి విలక్షణ దర్పణాలు | నరేంద్రనాథ్ | 15 |
| 5. | కట్టిపడేసే చిత్రాలు | ఆంజనేయులు | 17 |
| 6. | బుద్ధ దర్శనం | ప్రకాష్ చంద్వాద్కర్ | 19 |
| 7. | అంతఃస్వరూపాలు | గ్రూప్ షో | 21 |
| 8. | తెలంగాణా గ్రామీణ జీవన సౌందర్యం | కాపు రాజయ్య | 24 |
| 9. | 'కొండపల్లి' కథా చిత్రాలు | కొండపల్లి శేషగిరిరావు | 26 |
| 10. | కళ్ళుచెదిరే గిరిజన చిత్ర కళా ప్రదర్శన | గ్రూప్ షో | 28 |
| 11. | పాండు 'పల్లె పాట' | పాండు మసనం | 30 |
| 12. | మీనియేచర్ అద్భుతాలు | గిరిధర్‌గౌడ్ | 32 |
| 13. | వర్ణ సమ్మోహనం | దీపక్ సోనార్ | 34 |
| 14. | మానవ ప్రవృత్తులకు తనదైన కళారూపం | సయ్యద్ అరిఫ్ | 36 |
| 15. | నాలోనే ప్రకృతి | గ్రూప్ షో | 38 |
| 16. | బుష్‌కు జన్మదిన శుభాకాంక్షలు! | షెరిల్ ఓరిస్ | 40 |
| 17. | విరబూసిన బంగ్లా అందాలు | మోఫ్లీసుర్ రహ్మాన్ | 44 |
| 18. | హృదయ స్పందన | మనీషా గవాడె | 46 |
| 19. | సేవాదృక్పథంతో చిత్రకళాప్రదర్శన | గ్రూప్ షో | 49 |
| 20. | విలక్షణ అక్షర చిత్రాలు | రామ్ కస్తూరీ | 51 |
| 21. | హిమగిరి సొగసులు | సత్యప్రసాద్ యాచేంద్ర | 53 |
| 22. | మరట్వాడా మధుర రాగాలు | జయబాహోటె | 55 |
| 23. | లలిత మనోహరం | అన్నకరోట్కినా | 57 |
| 24. | గ్రామీణ చిత్రకారిణి | సరస్వతి | 59 |
| 25. | స్త్రీ మనోదర్పణాలు రాధిక చిత్రాలు | గ్రూప్ షో | 62 |

| | | |
|---|---|---|
| **26.** శివ్‌కుమార్ ఛాయాచిత్ర విన్యాసం | పివి శివ్‌కుమార్ | **64** |
| **27.** నిర్జీవ పత్రాలతో సజీవ చిత్రాలు | వసంత ముక్తవరం | **66** |
| **28.** తాత్విక భావనలకు కంప్యూటర్‌తో ప్రతిరూపాలు | నరిసింహమూర్తి | **69** |
| **29.** తెలంగాణా వైవిధ్యానికి ప్రతిరూపాలు | డి.మన్మోహన్ | **71** |
| **30.** ఐతిహాసిక అక్షర చిత్రాలు | పరమేశ్వరరాజు | **74** |
| **31.** విలక్షణ తాత్విక చిత్రాలు | సీమాకోలి | **76** |
| **32.** సజీవ స్రవంతి | మాసూరాం రవికాంత్ | **78** |
| **33.** అనుబంధం | భరత్ భూషణ్ | **81** |
| **34.** అగాధ జలనిధిలో అనంత భావాలు | కృష్ణ అశోక్ | **83** |
| **35.** అద్భుత రేఖా విన్యాసం | కేశవ్ | **85** |
| **36.** బహుముఖ కళాకౌశలం | కె.లక్ష్మాగౌడ్ | **87** |
| **37.** పొద్దంతా గ్రామీణ మహిళల శ్రమజీవన చిత్రాలు | నాగేశ్వరరావు | **90** |
| **38.** తెలంగాణా దృశ్యానికి విలక్షణ చిత్రణ | టైలర్ శ్రీనివాస్ | **92** |
| **39.** నిజంగా గ్రూప్‌షో | గ్రూప్‌షో | **94** |
| **40.** జీవిత సారం | దేవీలాల్ పాటిదార్ | **97** |
| **41.** అపురూప వర్ణ సమ్మేళనం | గ్రూప్‌షో | **99** |
| **42.** స్వంత దృష్టి | కొండా శ్రీనివాసరావు | **102** |
| **43.** బాలల కోసం... | సి.డి.జైన్ | **104** |
| **44.** మౌన సంభాషణ | వెంకటేష్ | **107** |
| **45.** చిత్రకళా వారధి | బియాంట్రిస్ డిఫే | **110** |
| **46.** మది దోస్తున్న దారు శిల్పాలు | డెట్లఫ్ షుల్జ్ | **113** |
| **47.** అవధులు లేని సృజన | శంభుప్రసాద్ | **115** |
| **48.** ‘బాల’ వైకుంఠం | తోట వైకుంఠం | **117** |
| **49.** స్థానికతలో ఆధునికత | తోట వైకుంఠం | **119** |
| **50.** అరుదైన కళా ప్రక్రియలో అగ్రస్థానాని కెదుగుతున్న శంకర్ | శంకర్ | **122** |
| **51.** యువకళా నిపుణులు | గ్రూప్‌షో | **124** |
| **52.** అల్పంలో అనల్పం | గ్రూప్‌షో | **126** |
| **53.** నైరూప్య చిత్రాలకు ప్రత్యేక ఆదరణ | గ్రూప్‌షో | **128** |
| **54.** ఇతి వృత్తం: మహాత్ముడే | కేశవ్ | **131** |
| **55.** జన విన్యాసం కలకత్తా కళాకారుని అద్భుత శిల్పాలు | సంజయ్ కుమార్ దాస్ | **135** |
| **56.** మైనారిటీ మనోదర్పణం | సయ్యద్ రాయీస్ అహ్మద్ | **137** |
| **57.** బాత్రూం చిత్రాలు | టోషియాకి రూకి | **139** |

| | | |
|---|---|---|
| 58. సౌందర్యం, సుభావనల సమ్మేళనం | సుబ్రతోమండల్ | 141 |
| 59. యువ దంపతుల కళాయాత్ర | గ్రూప్ షో | 143 |
| 60. వసంత శోభ | జుజు షరీఫ్ | 145 |
| 61. జానపద కళాకారుల విలక్షణ చిత్రాలు | శ్యామల్ ముఖర్జీ | 147 |
| 62. రంగుల ముచ్చట్లు | లావణ్య దత్ | 149 |
| 63. పాశ్యాత్య దృష్టి | గ్రూప్ షో | 151 |
| 64. ఒక్కటే దృశ్యం స్పందనలు విభిన్నం | గ్రూప్ షో | 154 |
| 65. అపురూప హస్తకళాఖండాలు | శిశిర్ కుమార్ | 156 |
| 66. ప్రకృతి- పురుషుడు | శివకుమార్ | 158 |
| 67. జన జీవన దృశ్యాలు | సుమంతో చౌదరి | 160 |
| 68. మౌన భావనలు | కంచన్ చందర్ | 162 |
| 69. శిలలతో కళాదృశ్యాలు | అవనీరావు | 165 |
| 70. జన జీవన విన్యాసాలు | నటరాజ్ ఎస్ | 167 |
| 71. చిత్రకారునిగా రవీంద్రుడు | రవీంద్రనాథ్ ఠాగూర్ | 170 |
| 72. హిమాలయ దృశ్యాల అనుభూతి చిత్రాలు | షాలిని బిస్వజిత్ | 173 |
| 73. విభిన్న ప్రేక్షకుల ఎదుట విలక్షణ చిత్రాలు | పూసపాటి పరమేశ్వరరాజు | 175 |
| 74. తాజాదనపు గుబాళింపు | ఫరద్ తాంకనాట్ | 177 |
| 75. హృదయ స్పందనల ప్రతిరూపాలు | కోయలీ ముఖర్జీ | 179 |
| 76. తొలితరం తెలుగు దృశ్య చిత్రకారుడు | భగీరథి | 181 |
| 77. చినుకుల్లో తడిపిన చిత్రాలు | దేవసియా అలెగ్జాండర్ | 184 |
| 78. విభ్రమ గొలిపే విన్యాస శిల్పాలు | శాంతాసామంత్ | 186 |
| 79. పాలరాతి 'చిత్రాలు' | గ్రూప్ షో | 188 |
| 80. విలక్షణ నిశ్చల చిత్రాలు | డి. పవన్‌కుమార్ | 190 |
| 81. వైవిధ్య గిరిజన సౌందర్యం | అనురాధ ఠాకూర్ | 192 |
| 82. సహజ చిత్రకారులు | గ్రూప్ షో | 194 |
| 83. నిత్య అన్వేషకుడు | గిరిధర్‌గౌడ్ | 197 |
| 84. హృదయ స్పందన | ఆశా రాధిక | 201 |
| 85. సామాజిక ప్రతిస్పందన | పలాష్ హల్దార్ | 203 |
| 86. విభ్రమ గొలిపే ప్రదర్శన | జగదీష్ చింతల | 205 |
| 87. అపురూప జ్ఞాపకాలు అందంగా పదిలం | అనుపమ | 208 |
| 88. ఓ మహిళ ఆగ్రహం | నహోల్ ఫెక్రీ ఎర్షాడ్ | 211 |
| 89. గ్రామీణ అనుబంధాలకు ప్రతిరూపాలు | కంది నరసింములు | 214 |

| | | |
|---|---|---|
| 90. పరిణత యువ చిత్రకారుడు | భరత్ యాదవ్ | 217 |
| 91. నైరూప్య అక్షర చిత్రాలతో రామాయణ కథనం | పరమేశ్వరరాజు | 220 |
| 92. ప్రపంచశ్రేణి ఆధునిక చిత్రకారుడు | ఎంఎఫ్ హుస్సేన్ | 222 |
| 93. అపురూప హస్తకళా దర్శని | జగదీష్ మిట్టల్ | 226 |
| 94. అనిర్వచనీయ అనుభూతి | వినోద్ శర్మ | 228 |
| 95. అద్భుత రేఖావిన్యాసం | డి. నాగయ్య | 230 |
| 96. జానపదుల దేవతలు | భరత్ భూషణ్ | 232 |
| 97. మాతృత్వానికి ప్రతిభాన్విత ఆవిష్కరణ | గిరిధర్ గౌడ్ | 234 |
| 98. మానవ స్వభావాల విలక్షణ వ్యక్తీకరణ | శిశిర్ సహానా | 236 |
| 99. దేశమే కుటుంబంగా గ్రూప్ షో | కిరణ్‌పుందిర్ | 238 |
| 100. బాల్య స్మృతుల సృజనాత్మక రూపాలు | మాసూరాం రవికాంత్ | 240 |
| 101. శక్తిస్వరూపిణి వైవిధ్యభరిత రూపాలు | గ్రూప్ షో | 242 |
| 102. ఎవరికి వారే యమునాతీరే | అలెక్స్ మాథ్యూ | 244 |
| 103. ఆలోచనలు, అనుభూతుల కళాస్వరూపాలు | చంద్రశేఖర్ | 246 |
| 104. భావుకత నిండిన చిత్రాలు | రమాకాంత్ | 248 |
| 105. అద్భుత రంగుల ప్రపంచం | సూర్య ప్రకాష్ | 250 |
| 106. గొర్రెల కాపరుల జీవితాల కళాత్మక ఆవిష్కరణ | సుందర్, కరుణ | 255 |
| 107. ఓ నేత్ర వైద్యుని కళాదృష్టి | డా॥ గంగాధరరెడ్డి | 257 |
| 108. సంప్రదాయం ఆధునికతల సమ్మేళనం | అంగలి రాఘవేంద్ర | 260 |
| 109. అనిర్వచనీయ అనుభూతి | శ్రీనివాసరెడ్డి | 262 |
| 110. విపరీత మనస్తత్వాల కళాత్మక చిత్రణ | సునీల్ | 264 |
| 111. చాయాచిత్రాలతో చరిత్ర నమోదు | సునీల్ జనా | 266 |
| 112. ప్రగతి సంకేతాలు 'ఎక్కా' శిల్పాలు | ఎక్కా యాదగిరిరావు | 270 |
| 113. గణేష్ చిత్రాల నిష్ణాతుడు | బాల భక్తరాజు | 272 |

# వికసించే ప్రతిభకు ప్రతిబింబాలు

**వా**రు పదిహేనుమంది విద్యార్థినీ విద్యార్థులు. జెఎన్‌టియు ఫైన్ ఆర్ట్స్ కళాశాలలో చిత్రకళను అభ్యసిస్తున్నవారు. అంతా ఇరవైనాలుగు, ఇరవై ఐదు ఏళ్ల వారే. తాము గీసిన వందకు పైగా పెయింటింగ్స్‌ను ఇటీవల హైదరాబాదు రవీంద్రభారతి, ఐసిసిఆర్ ఆర్ట్ గ్యాలరీలో ధైర్యంగా ప్రదర్శించారు. చిత్రకళలో వారు ఇంకా పరిణతి చెందాల్సే ఉంది. అయినప్పటికీ తమ చుట్టూ ఉన్న ప్రకృతి పట్ల, ప్రపంచం పట్ల, మనుషుల పట్ల స్పందించిన తీరులో మాత్రం పరిణతి సాధించారని ఆ చిత్రాలను తిలకించిన ప్రతిఒక్కరు భావిస్తారు. స్పందించడంలోను, ఆ స్పందనకు తమ వూహాశక్తిని జోడించి చిత్ర రూపాన్ని ఇవ్వడంలోను ఎంతో వైవిధ్యమూ అక్కడ కనిపించింది.

ఫిగరిటివ్, సెమి ఫిగరిటివ్, ల్యాండ్‌స్కేప్స్, న్యూడ్స్ ఇలా ఎన్నెన్నో రకాల చిత్రాలు అక్కడ కనువిందు చేశాయి. వాటర్ కలర్స్ ఆన్ పేపర్, ఇంక్ ఆన్ పేపర్, ఆక్రిలిక్ ఆన్ కాన్వాస్, ఆయిల్ ఆన్ కాన్వాస్, మిక్సెడ్ మీడియా – ఇలా పలు విధాలుగా తమ ప్రతిభను మన ముందుంచారు. ఎవరి ప్రత్యేకత వారిదే అన్నట్లుగా వారంతా పోటీ పడ్డారు. వాడిన కలర్స్ లోను, ట్రీట్‌మెంట్‌లోను ఎంతో భిన్నత్వం కనిపించింది. వారు ఎంచుకున్న అంశాలలో కూడ ఈ ధోరణి ఉంది. కొందరు తమ చిత్రకళా కౌశలాన్ని ప్రదర్శించడానికి ప్రయత్నిస్తే, మరి కొందరు తాము చెప్పదలుచుకున్న భావాలకు ప్రాధాన్యతనిచ్చారు. మరి కొందరు తమ చుట్టూ ఉన్న సమాజం కలిగించిన స్పందనలను ముందుకు తెచ్చారు.



ముఖేష్ కుమార్ కాన్వాస్‌పై గీసిన ఆయిల్ చిత్రం 'పాన్ షాప్' చూసిన ప్రతి ఒక్కరిని ఆకట్టుకునేట్టు ఉంది. ఈ యువకులు సాధారణ ప్రజలను కూడ తమ కళానైపుణ్యంతో మన ముందుంచడానికి ప్రయత్నించారనడానికి ఇది ఓ ఉదాహరణ. ఓ అమర వీరుని తమ్ముడు తన అన్నకు నివాళిగా గీసిన చిత్రం

 

గురించి కూడ తప్పని సరిగా చెప్పుకోవాలి. దానిలో తన అన్నపై ప్రేమతో పాటు ఆయన అంకితమైన భావాల పట్ల గౌరవాన్ని కూడ ఆ చిత్రకారుడు వ్యక్తం చేశాడు. తన అన్న నివసించిన పల్లె ప్రాంతాలను, ఆయన కిష్టమైన చదరంగాన్ని, ఆయన ఆశయాలను ప్రతీకాత్మకంగా చిత్రించిన తీరు ఎంతో బాగుంది. ముస్లిం మతానికి చెందిన చిత్రకారులు గుడి గంటలను చిత్రించడం ఒకింత ఆశ్చర్యము, అంతకు మించి ఆనందము కలిగిస్తుంది. వీధి పక్కన నిలబడి బాతాఖాని వేసే ముగ్గురు మిత్రులను కేవలం వారి కాళ్లవరకు మాత్రమే పరిమితమయి ఆ భంగిమ ద్వారానే వారు కాలక్షేపం కబుర్లు చెప్పుకుంటున్నట్లు చూపించిన చిత్రం కూడ ముగ్ధులను చేస్తుంది. అక్కడ ప్రదర్శించిన చిత్రాల గురించి ఎన్నో విశేషాలు చెప్పుకోవచ్చు.

ఈ చిత్రాలకు మూడవేల నుండి పదిహేను వేల వరకు ధర పెట్టారు. ఆర్ట్ మార్కెట్ మంచి వూపులో ఉన్న ఈ రోజుల్లో అవి చాల తక్కువ ధరలు. అందుచేత అమ్మకాలు కూడ బాగానే జరిగాయి. అయినా ఈ యువ చిత్రకారులు అమ్మకాల కన్నా తమ ప్రతిభను చూపుకోవడానికే అధిక ప్రాధాన్యత నిచ్చారు. తమ నైపుణ్యానికి మెరుగుల దిద్దుకోవాలన్న ఆరాటం వారిలో ఎక్కువగా కనిపించింది.

**2006**

# విలక్షణ చిత్రాల గ్రామీణ దర్శనం

ప్రసిద్ధ కళా విమర్శకుడు, వ్యాఖ్యాత హెబర్ట్ రీడ్ ఇలా అంటారు: " ఒక కళా ఖండం ఉనికి ఆలోచనల్లో ఉండదు, అనుభూతుల్లో ఉంటుంది... అందుచేత ఆ కళా ఖండం గురించి వివరణ ఎంత చదివినా దాన్ని ప్రత్యక్షంగా చూసి పొందిన ఆనందానికి అది ప్రత్యామ్నాయం కాదు. కళ అంటే సత్యాన్ని నేరుగా ప్రకటించడం కాదు. అది సంకేతంలా ఉండాలి. ఒక కళా ఖండం ఉనికిని మనం గుర్తించకముందే అంటే అలా చూసి చూడగానే దాని ప్రభావం మనపై పడుతుంది."

ఇటీవల హైదరాబాదు లక్షణ ఆర్ట్ గ్యాలరీలో ప్రదర్శితమయిన 'చిత్ర' చిత్రాలు అలాంటి అనుభూతినే కలిగించాయి. ఏదైనా సరే ఇలా చూడగానే అలా ఆకట్టుకోవాలంటే దానిలో ఓ ప్రత్యేకత ఉండాలి. అలాంటి ప్రత్యేకతను ఆ కళాకారుడు సంతరించుకొని ఉండాలి. గ్రామీణ వాతావరణంలో పుట్టిపెరిగి హైదరాబాదులో స్థిరపడిన ఆర్టిస్ట్ చిత్ర వద్ద ఆ లక్షణం పుష్కలంగా ఉంది. ఆయన చిత్రాల్లో మన కళ్లను కట్టిపడేసే ఆ ప్రత్యేక అంశం ఏది? మొదట ఆయన చిత్రాల స్వరూపం. పేపర్ ఫోల్డింగ్ మాదిరి కనిపించే ఆయన చిత్రాలు అందమైన శిల్పాలను తలపిస్తాయి. ఈ రకమైన శైలి బహుశా ఏ చిత్రకారుడు అనుసరించి ఉండడు. ఆ తర్వాత ఆయన చిత్రాలలో తీర్చిదిద్దినట్లు ఆకారాలు కనిపించేలా చేసే లైన్స్, వాటికి అనుగుణమైన కలర్స్. ముఖ్యంగా ఆయన అనుసరించిన మోనో క్రోమ్ పద్ధతి, అంటే ఒకే వర్ణాన్ని భిన్న రకాలుగా వినియోగించడం, దానికి అవసరమైన లైట్ అండ్ షేడ్స్. వెరసి ఇదంతా కలిసి చిత్ర స్వంతం చేసుకున్న శైలి అవుతుంది. ఆ శైలి ఆయన ఎంచుకున్న భావాలను శక్తివంతంగా ప్రజంట్ చేస్తుంది. ఏ ఆర్ట్ స్కూల్ గడప తొక్కని చిత్ర, ఆ మాట కొస్తే సాధారణ విద్య సైతం వీధి బడికే పరిమితమైన చిత్ర స్వయంకృషితో సాధించిన ఈ అద్భుతమైన శైలిన మంత్రముగ్ధుల్ని చేస్తుంది.



చిత్ర

అంతేకాదు ఆయన చిత్రించిన అంశాలూ ఆ శైలిని ద్విగుణీకృతం చేసేవే. గ్రామీణ జీవితంతో పెనవేసుకున్న చిత్ర గ్రామీణ శ్రామికుల, మహిళల చిత్రాలనే ఎక్కువగా చిత్రించారు. పట్టణ ప్రాంతానికి బ్రతుకుతెరువు కోసం వలస వెళ్తున్న గ్రామీణ కుటుంబం, తిరగలి తిప్పుతున్న మహిళలు, కాయ కష్టం చేసిన దంపతులు



ఆరుబయట భోజనం చేస్తున్న దృశ్యం లాంటి వాటిని ఆయన తనదైన శైలిలో అద్భుతంగా చిత్రించారు. వీటితోపాటు మ్యూరల్స్‌ను ఆయన ప్రదర్శించారు. ప్రేమ ఇతివృత్తానికి గ్రామీణ పట్టణ తేడాలు లేవు, అది విశ్వజనీనమైనది. అలాంటి చిత్రాలు కూడ ఈ ప్రదర్శనలో ఆకట్టుకున్నాయి.

జీవితంలోను, కళలోను క్రింది స్థాయినుండి పైకెదిగిన చిత్ర తొలుత బాల కార్మికులనే అధికంగా చిత్రించారు. ఆ తర్వాత మారిన అభిరుచులకు అనుగుణంగా, కొత్తగా ఉనికి లోకి వచ్చిన ఆర్ట్ మార్కెట్ అవసరాలను గమనంలో ఉంచుకుని ఈ రకమైన అంశాలపై దృష్టి సారించారు. ఆ రకమైన మార్పు ఆయనకు ఫలితాన్నిస్తున్నది కూడ. ఇటీవల ప్రదర్శనలో దాదాపు 75 చిత్రాలను ఉంచగా 20 దాకా అమ్ముడయ్యాయి. ఒక్కోటి ఐదువేలు నుండి ఏభైవేల వరకు ధర పలికాయి. హైదరాబాదుకే చెందిన వైకుంఠం లాంటి వారి చిత్రాల ధరలతో పోల్చుకుంటే ఇది తక్కువే. తయ్యబ్జీ మెహతా లాంటి ముంబాయి ఆర్టిస్టు 'మహిషాసుర' చిత్రానికి లభించిన ఏడు కోట్ల రూపాయలతో పోల్చుకుంటే ఇది అతి స్వల్పమే కావచ్చు. కాని ఆయన చిత్రాలకు పెరుతున్న ఆదరణకు ఇది నిదర్శనం.



తయ్యబ్జి గురించే ఇక్కడ ఒక మాట చెప్పుకోవచ్చు. ఆయన చిత్రం ఏడుకోట్లకు అమ్ముడయిన వార్త తెలుసుకుని ఇన్‌కం టాక్స్ అధికారులు ఆయన ఇంటికి హుటాహుటిన వెళ్లారు. కాని ఆ చిత్రం తన వద్ద లేదని, ఎప్పుడో కలెక్టర్ల చేతిలోకి వెళ్లిందని, ఇప్పుడు దాన్ని ఎవరు ఎమ్యారో కూడ తనకు తెలియదని ఆయన చెప్పిన సమాధానం వారిని ఎంతగానో ఆశ్చర్యపరిచింది.

**– 2006**

# సేదతీర్చే చిత్రాలు

**చే**యి తిరిగిన చిత్రకారుడు శ్రీనుజీ ఇటీవల హైదరాబాదు రవీంద్రభారతి, కళాభవన్‌లో తన చిత్రాల పదర్శనకు ఉంచిన శీర్షిక '$0^2$' అంటే ఆక్సిజన్ – అదే ప్రాణవాయువు. ఆక్సిజన్‌కు ఆధారం పచ్చదనం. కాంక్రీటు వనాలు విశృంఖలంగా విస్తరిస్తున్న నగరాల్లో మిగిలిఉన్న ఆ కాస్త చెట్టుచేమల్ని సైతం సమూలంగా నిర్మూలిస్తున్నాడు నేటి నవ 'నాగరీకుడు'. అలాంటి వాతావరణంలో పచ్చదనం కోసం, ప్రాణవాయువు కోసం పరితపించే వారికి శ్రీనుజీ చిత్రాలు నిజంగా సేద తీర్చేవే. పచ్చని పంట పొలాలు, కొండలు కోనలు, నీలిమబ్బులు.

పుట్టిపెరిగిన గోదావరి సీమను వదిలి రాష్ట్రరాజధానీ నగరానికి శ్రీనుజీ చేరుకుని ఇరవై ఏళ్లు గడిచినా ఆ గ్రామీణ వాతావరణాన్ని ఏమాత్రం మరిచిపోలేదు. ఆయన చిత్రాలకు అప్పటి అనుభూతులే ప్రాతిపదిక. ఈ ప్రదర్శనలో దాదాపు వంద చిత్రాలు చోటుచేసుకున్నాయి. అత్యధికం వాటర్ కలర్స్‌వే. వాటర్స్ కలర్స్‌లో ఒక విశేషం ఉంది. అవి మనసును సున్నితంగా స్పృశిస్తాయి. ఆహ్లాదం కలిగిస్తాయి. పైగా శ్రీనుజీ స్ట్రోక్ కూడ లలితంగా ఉంటుంది. అందుచేతనే తాను ఆశించిన అనుభూతిని ఈ చిత్రాల ద్వారా ప్రేక్షకులతో పంచుకోగలిగాడు.



**శ్రీను జీ**

ఆయన చెప్పదలుచుకున్న దానికి పచ్చటి ల్యాండ్ స్కేప్ సరిపోతుంది. కాని అంతటితో శ్రీనుజీ సరిపుచ్చుకోలేదు. ఈ పచ్చదనానికి కారణమయిన కష్టజీవులకూ తన చిత్రాలలో సముచితమైన స్థానం కల్పించాడు. ఇది కచ్చితంగా ఓ ప్రత్యేకత. గోదావరి సీమ అంటే బారులుతీరిన కొబ్బరి చెట్లు, వాటి నడుమ పంటపొలాలు వెటనే గుర్తుకొస్తాయి. నాట్లు వేసే స్త్రీలు, నారు పెరికే పురుషులు, శ్రమించే రైతు. అక్కడడక్కడ పశుల కాపర్లు, గొర్రెల పెంపకం దార్లు. పనిముగించుకుని సాయంసమయంలో ఇంటి దారిలో వ్యవసాయ కార్మిక మహిళలు. వీరందరి శ్రమ ఫలితంగా బంగారు కాంతులీనే కోతకొచ్చిన చేలు– ఇవన్నీ కనువిందు చేస్తాయి. గోదారిలో పడవల్నీ వదిలి పెట్టలేదు ఈ చిత్రకారుడు. గ్రామీణ వాతావరణాన్ని ఇలా సంపూర్ణంగా మన ముందు సాక్షాత్కరింపచేసిన శ్రీనుజీ అన్ని విధాల అభినందనీయుడు.





ఈ ప్రదర్శనలో మరొక విశేషముంది. హైద్రాబాదు నగరంలో స్థిరపడినా, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ లాంటి ఆంగ్ల పత్రికల్లో చిత్రకారునిగా దీర్ఘకాలం పనిచేసినా నాలుగు పదులు సమీపిస్తున్న ఈ కళాకారునిపై నగరజీవన ప్రభావం ఎంత మాత్రం పడలేదు. ఆయన చిత్రాలలో నగర ల్యాండ్‌స్కేప్ కనిపించదు. ఆకాశ హర్మ్యాలు, విశాలమైన రోడ్లు, వాటిమీద సర్రున దూసుకుపోయే ఖరీదైన వాహనాలు– ఇవేవీ ఆయన చిత్రాలలో ఉండవు. ఇక్కడసైతం ఆయన చిత్రాలకు వస్తువు నగరం పరిసర ప్రాంతాల్లోని పేదల బ్రతుకులే. పచ్చటి పల్లెల స్థానంలో రాతిగోడల బ్యాక్‌డ్రాప్‌తో పల్లె వాసులను హృదయాలకు హత్తుకునేలా ఆయన చిత్రించారు. దానికి అనుగుణంగా బలమైన ముద్రవేసేలా ఆయన తైల వర్ణాలను ఎంచుకున్నారు. అయినప్పటికీ నగరాల్లో కార్మికులు, కష్టజీవులు దండిగా ఉన్నారు. విశాలమైన విలాసవంతమైన భవనాల్లో అతి కొద్దిమంది, ఇరుకు సందుల్లో, మురికి వాడల్లో అత్యధికులు– వీటినీ ఆయన తన చిత్రాలకు వస్తువుగా స్వీకరించవచ్చు.

చివరిగా ఒక అంశాన్ని తప్పనిసరిగా చెప్పుకోవాలి. ఈ రోజుల్లో ఆర్ట్ మార్కెట్ విపరీతంగా పెరిగిపోయింది. తమ కళా ఖండాలను ఎంత ఎక్కువ ధరకు అమ్ముకుంటే అంత పెద్ద కళాకారుడని కీర్తిస్తున్నారు. ప్రతి ప్రదర్శనలోను చిత్రాలకు ధర సైతం జత చేయడం ఇప్పుడు ఆనవాయితీ అయిపోయింది. కాని శ్రీనుజీ చిత్రాలకు అలాంటి ధరల ట్యాగులేమీ లేకపోవడం నిజంగా విశేషమే.



**8-8-2006**



# గ్రామీణ జీవనశైలికి విలక్షణ దర్పణాలు

**సా**దాసీదాగా కనిపిస్తూనే విలక్షణతను చాటుకున్నాయి సీనియర్ ఆర్టిస్ట్ ఎల్ నరేంద్రనాథ్ చిత్రాలు. హైదరాబాదుకు చెందిన నరేంద్రనాథ్ తన చిత్రాలను ఇటీవల లక్షణ ఆర్ట్ గ్యాలరీలో ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో తనకు చిరపరిచితమైన తెలాంగాణా ల్యాండ్‌స్కేప్‌లో అక్కడ ఎక్కువగా కనిపించే అట్టడుగు వర్గాలయిన లంబాడాల జీవితాలను ఆయన మన ముందు సాక్షాత్కరింప చేశారు.

లంబాడాల జీవితంలో మార్కెట్ ప్రధానమైనది. వారు తాము సేకరించే, పండించే ఉత్పత్తులను సమీపంలోని మార్కెట్లకు తెచ్చి విక్రయిస్తుంటారు. అక్కడ వారు మిగతావారి కన్నా భిన్నంగా కనిపిస్తారు. ఇంద్రధనుస్సుల్లాంటి రంగురంగుల దుస్తులతో, విచిత్రమైన ఆభరణాలతో చూపరులను ప్రత్యేకంగా ఆకర్షిస్తారు. ఇలాంటి మార్కెట్ దృశ్యాలు నరేంద్రనాథ్ ప్రదర్శనలో అధికంగా చోటు చేసుకున్నాయి. వీటితో పాటు గొర్రెలు, పశువులు కాస్తున్న లంబాడాలు, పని ముగిసిన తర్వాత పూసులాడుకుంటున్న లంబాడా మహిళలు, అలాగే సేదతీరుతున్నవారు, పరికిస్తున్న వారు, పనిచేస్తున్న వారు– ఇలా రకరకాల భంగిమల్లో లంబాడా ప్రజలు మనకు దర్శనమిస్తారు.

గ్రామీణ జీవితాలను, లంబాడాలను చిత్రించినవారు అనేకమంది ఉన్నారు. అయినప్పటికీ నరేంద్రనాథ్ చిత్రాలలో చాల విశిష్టత ఉంది. ఆయన పదునైన లైన్ వివరాలను స్పష్టంగా వెల్లడిస్తుంది. రంగులను ఆయన సందర్భానికి తగిన విధంగా వాడతారు. ఉదాహరణకు లంబాడా మహిళల రంగు రంగుల దుస్తులు కొట్టొచ్చినట్టు కనిపించేందుకు బ్యాక్ గ్రౌండ్ తెలికపాటి బ్రౌన్ రంగు అద్దుతారు. వారి దుస్తులు, ఆభరణాలకేమో బ్రైట్ కలర్స్ వాడతారు. ఈ చిత్రాలన్నీ



**నరేంద్రనాథ్**

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Chithranethram](http://kinige.com/book/Chithranethram)**

* * *